


"నందినీ.

నీవు ఈ లేఖ అందుకొనేసరికి నే నీ ప్రపంచం విడిచి పూర్తిగా అదృశ్యుడనయి ఉంటాను. వట్టి భౌతికావశేషం మాత్రమే పరుపుమీద పడిఉంటుంది. నే నీ పని ఎందుకు చేశానని బహుశః నీవు ఆశ్చర్యపడవచ్చును. నింద అంతా నామీద మోపడానికి కూడా ప్రయత్నించవచ్చును. నేను తెలివితక్కువవాణ్ణి అని అనుకోవచ్చును. నిజమే, నేను తెలివితక్కువవాణ్ణే. నావంటి అజ్ఞాని ఈ ప్రపంచంలో వేరొకడు ఉండక పోవచ్చును. జీవితంలో నాకు కోరుకున్న వేవి లభించలేదు. ఆశించినట్లుగా నా బ్రతుకు మలుచుకో లేకపోయాను. నావంటి వ్యక్తికి ఈ ప్రపంచం సముచితమయిన స్థానం కాకపోవచ్చును. దీనిలో నేను అడుగు పెట్టడమే ఒక విషాద సంఘటన. బహుశః నా మృతికి నీవు అనేక కారణాలు ఊహించుకోవచ్చును. రేపు వ్ర

# పారాణి!

## ఎల్లోరా

కొత్త పొత్తము పసుపు
కుంకుమలు పూసుకొని
ముస్తాబయే రోజు ఈ రోజు!
నిన్నరాత్రి అర్ధరాత్రి
పన్నెండు, పాత వత్సరం!
నేడు ధరిత్రి పాదాలకు
పారాణి, కొత్త వత్సరం!
కోడి కూస్తుంది, కాకి లేపుతుంది,
పాలవాడి సైకిలు బెల్లు
కునికిపాట్లతో ఆవలిస్తుంది,
రోజూ వేసుకొనే పక్క
బద్ధకంగా ముసుగు పెట్టుకొంటుంది.
కోకిలమ్మ రంగు దాచి
కంఠం విప్పి రాక్ అండ్ రోల్!
వేపకొమ్మ చిగురు నవ్వి,
మామిడి ముక్కలతో షరీక్తై
బెల్లంతో మనసులకే కొత్త
ఆయిల్‌పెయింటు వేస్తుంది!
బొమ్మపేరు 'పరాభవ'
సంవత్సరం కలరు గ్యారంటీ!
ఆవకాయ జాడీలు
ముఖం కడుక్కొని
మెక్కడానికి సిద్ధంగా ఉంటాయి!
చిట్టావర్తాల కొత్త కట్టల్లో
ప్రతి పేజీ స్వీటు రుచి చూస్తుంది!
నిన్నటిలాగే వాకిట్లో 'పిండిముగ్గు'
కాకితో చేరి ఉడత రుచి చూస్తుంది!
నిన్నటిలాగే పాముతో తారసపడి
ముంగిస ముక్కు చిమ్ముతుంది!
ఉగాదినాడు సరిహద్దుల్లో సైనికునికి
తప్పదు, పహరా హుషార్!
యుగాల నాటి స్నేహం ఏదైనా
ఆటంబాంబు ఒళ్ళు చించుకొంటుంది!
పక్క ఇంటి కరివేపాకు
ఇరుగు పొరుగు ఇళ్ళల్లో
పోపులకు సాయపడుతుంది!
ఆరు రుచుల వేపపూ పచ్చడి
మనిషికి కొత్త భావాల
ధర్మబోధ చేస్తుంది!
కొత్త కేలెండర్ల మీద మోజు తగ్గి
పంచాంగంలో జాతకాలకు
కిలోలలో కొలత ప్రారంభమవుతుంది! ★

# ఆత్మహత్యా పూర్వ సంఘటన

కలలోనే ఈ వార్త పడవచ్చును. సరే, దాని కేమిటిలే! నేను బ్రతికి ఉన్నంతకాలము ఎవ్వరు నావైపు ఒక క్రీగంటి చూపయినా విసిరిన పాపాన పోలేదు. నేను విశ్రమించిన తరవాత నన్నుగురించి ఎవరయినా ప్రసంగించుకున్నా, ఒక కన్నీటి చుక్కయినా విడిచినా అది గొప్ప గౌరవమే. నన్ను అపార్థం చేసుకోకు, నందినీ. నీవు నన్ను విడిచివెళ్ళడం మంచిదే. ఏది ఏమయినా నే నీ లోకం విడిచి వెళ్ళిపోతున్నాను. నీ తలపోతలోనించి నన్ను పూర్తిగా తొలగించివెయ్యి. నేను ఇచ్చిన బహూకృతులు ఏమయినా ఉంటే, అవి ఎప్పుడయినా ఒకప్పుడు భూతలంమీద నా ఉనికి జ్ఞప్తికి తీసుకువస్తాయేమో! కనక అవన్నీ అగ్నిజ్వాలలకు ఆహుతి చెయ్యి. అందువల్ల ఉత్తరలోకంలో నా ఆత్మ కొంతయినా శాంతి లభిస్తుంది.

బసంత్."

బసంత్ ఆ ఉత్తరం మడిచి ఒక తెల్లని కవరులో పెట్టాడు. దానిమీద విస్పష్టంగా నందిని చిరునామా వ్రాశాడు. కవరు మూసి తపాలాబిళ్ళ అతికించాడు. ఆపైన వేరొక ఉత్తరం వ్రాయాలనుకున్నాడు. తల్లి చిన్నతమ్ముడితో కలిసి బారాసాత్‌లో నివసిస్తున్నది. ఆమెకు కూడా ఈ సంగతి తెలియజెయ్యవలసిన అవసరం ఉన్నది. వేరొక కాగితం తీసి ఉత్తరం వ్రాయడం ప్రారంభించాడు.

"అమ్మా,

నేను నీ కుమారులలో కేవలం వ్యర్థుణ్ణి. తాయితల్లా నన్ను పెంచి పెద్దవాణ్ణి చేశావు. కాని నా కాళ్ళ మీద నేను నిలబడలేకపోయాను. నేను ఈ భూమి మీద పడినప్పటినించి నీవు సంతోషించదగిన చిన్న పని ఒక్కటి కూడా చెయ్యలేదు. అధమం నే నొక సామాన్య మానవుడిలాగయినా జీవించి ఉండవలసింది. ఏదో విధంగా పొట్ట పోసుకుని, ఎలాగో అలాగ పెళ్ళి చేసుకుని ఉండవలసింది. ఆ తరవాత కొంతమంది పసివారిని ఈ లోకంలోకి తీసుకురావడం అంతగా దుస్సాధ్యం అయిఉండేది కాదు. అయితే నా కలలో ఒక్కటి కూడా ఆచరణలో పెట్టలేకపోయాను. ఇందువేత చిరకాలం ఇలాగే జీవించి, భూమాతకు ఇంతకంటె ఎక్కువ భారం కలిగించదలుచుకోలేదు. నిన్ను ఎప్పుడు సుఖపెట్టలేదు. కొంచెమయినా మనశ్శాంతి కలిగించలేదు. ఈ లోకంలోనించి వెళ్ళిపోతూన్న సమయంలో నాకు ఇదే బాధగా ఉంది. నాకోసం దుఃఖించకు. నీ కంటికి నేటితో నన్ను గురించిన మధన పూర్తిగా తొలిగిపోతుంది.

బసంత్."

బసంత్ మళ్ళీ మళ్ళీ ఆ ఉత్తరం చదివాడు. తల్లిని తలుచుకుని కొంచెంకించపడ్డాడు. ఇదరాతుది ఘట్టంలో బాధ పడడంవల్ల ప్రయోజన మేమిలేదు. ఇక మిగిలింది కొన్ని గంటల కాలమే. ఈలోగానే తాను చెయ్యవలసిన పని త్వరగా ముగించివెయ్యాలి. ఇంతవరకు తాను తల్లికే విధంగాను సాయపడలేకపోయాడు. అయితే ఆమె పెద్దతనంలో ఆదుకోవడానికి ఫాతిక్ ఉన్నాడు. ఏదో ఒక ఆశ్రయం కుదిరింది. కాని తానే ఎందుకు కొరగాని వ్యర్థుడు అయ్యాడు.

ఒకే అంతస్తు ఒకవైపు వెనకభాగంలో ఒక చిన్న గది అద్దెకు తీసుకుని బసంత్ ఉంటూ వస్తున్నాడు. ఆ గది బాడుగ నెలకు ముప్ఫయి రూపాయలు. ఈమాత్రం సంపాదించడానికి కూడా అతనికి తాహతు లేదంటే ఎవ్వరు నమ్మరు.

అయితే ఏదయినా ఒక ట్యూషను చెప్పి ముప్ఫయి రూపాయలు సంపాదించినంతమాత్రాన స్వర్గం ఒరిగి పడుతుందా? పోనీ, మూడు వందలు సంపాదిస్తే మాత్రం ఒరిగే దేమిటి? ఆ స్వల్ప ధనం, మూడు వందలు సంపాదించినంతమాత్రాన ముక్తి లభిస్తుందా? భూమిమీద మానవ వ్యక్తిగా జన్మించిన తరవాత వట్టి మూడు వందల రూపాయలేనా లక్ష్యం? దీనివల్ల తన జీవితాని కంతటికి ఏకైక లక్ష్యం సిద్ధిస్తుందా? పొద్దున్నే లేచి ఏదో గొప్ప పేర్లకోసం పేపర్లు చూస్తారు. ఆ మనిషి ఎవరు? పరిపూర్ణమయిన మనోరథ సిద్ధి కలగకపోయిన తరవాత జీవితం ఇచ్చిన చచ్చు చిన్న మొత్తం తీసుకుని తాను ఎందుకు ఆత్మవంచన చేసుకోవాలి? చిన్న చిన్న ఉద్యోగాలకోసం అభ్యర్థులు కావాలని ప్రతిరోజు పత్రికలలో ప్రకటనలు పడుతున్నాయి. యాభై, అరవై, డెబ్బయి రూపాయల ఉద్యోగాలు అభ్యర్థులకోసం అర్రులు చాస్తున్నాయి. ఊరికే దరఖాస్తు పంపిస్తే చాలు; అలాంటి ఉద్యోగాలలో ఏదో ఒకటి తనకు దక్కిఉండేది. కాని ఎందుకు దరఖాస్తు పెట్టాలి? అంతమాత్రంచేత తాను జీవితంలో ఏదయినా సాధించినట్లు అవుతుందా? చచ్చు సామాన్యం మనిషిలాగ బతికి ఉంటేమాత్రం ప్రయోజన మేమిటి?

సమీర్ ఎప్పుడు పరీక్షల్లో తప్పుతూనే ఉండేవాడు. సామాన్యంగా పరీక్షలముందు పాఠాలలో సందేహాలు తీర్చుకోడానికి అతడు బసంత్ దగ్గిరికి వస్తూండేవాడు. ఆ సమీర్ ఇప్పుడు సెక్రటేరియట్‌లో ఒక పెద్ద ఉద్యోగి! వాస్తవికంగా ఆలోచిస్తే అతనిలో అంత పెద్ద పదవికి తగినంత దక్షతగాని, మరే అర్హతగాని లేవు. కావలసినది అంతా మామగారు ఎవరు అన్నదే! ఇలాగే మంత్రి ఎవరయినా మామ అయిఉంటే బసంత్ ఇంకా జాజ్వల్యమానంగా వెలిగిపోయి ఉండేవాడు! అయితే అది ఎంత తలవంపు! మామగారి ద్వారా ఉద్యోగం సంపాదించడము, ఆపైన "నేను ఎంతవాణ్ణి, చూడవోయ్" అని గొప్పలు చెప్పుకోవడమూనా! అహో! ఈ ప్రపంచంలో ఎంతటి చిత్రమయిన మనస్తత్వాలు ఉన్నారు!

బసంత్ ధోరణి గమనించి, "నీకు వెర్రి ఆవేశం జాస్తి" అని అంటూండేవాడు, సమీర్.

దానికి సమాధానంగా బసంత్ ఒక నవ్వు నవ్వేవాడు. అంతే. ఉద్యోగం సద్యోగం లేకపోవడంవల్ల చాలా సాధారణులయిన విద్యార్థులు కూడా ఇప్పుడు అతనికి సదుపదేశాలివ్వడం ప్రారంభించారు. సమీర్ వ్యవహారం అలాగ ఉంచినా, బసంత్‌తో కలిసి ఉన్నత విద్య అభ్యసించిన విద్యార్థులంతా ఇప్పుడు ఏవేవో పెద్ద పెద్ద పదవులలో కుదురుకున్నారు. కొందరు లాయర్లు. మరికొందరు డాక్టర్లు. కొందరు పెద్ద చదువులకోసం

వివేశాలు వెళ్ళారు. మరికొందరు తమ తండ్రుల వ్యాపారాలు నడిపిస్తున్నారు. వారు ఎవరయినా అప్పుడప్పుడు దారిలో తటస్థపడుతూండేవారు. కొందరేమో అని పలకరించి, ''ప్రస్తుతం నువ్వు ఏం చేస్తున్నావు?'' అని అడిగేవారు.

''ఏమీలేదు.'' బసంత్ సమాధానం చెప్పేవాడు. ఆ ప్రత్యుత్తరంలో కూడా అతనిలో అహం కొంత బయటపడుతూండేది.

''అయితే మరి నీ ముందు కథ ఏమిటి?''

బసంత్ మరింత ఠీవిగా సమాధానం చెప్పేవాడు. ''నేను ఏదో ఒక ఉద్యోగం చేస్తూ ఉండవలసిందేనా? ఏదో ఒకటి చేస్తూంటేతప్ప మీరు నన్నిక విడిచి పెట్టరా?''

ఆ సమాధానం విన్నవారందరు కొంత ఇరకాటంలో పడేవారు. ఏదో తప్పు చేసినట్లు అనిపించేది వారికి.

''అబ్బే! ఏం లేదయ్యా! ఊరికే పలకరించి అడిగాము. అంతే!'' అనేవాళ్ళు.

అప్పుడు బసంత్ మరింత ఠీవిగా, ''ఊరికే మనుష్యుల్ని సంతోషపెట్టడానికి ఏదిపడితే అది చేస్తూ ఉపయోగాలు చెయ్యకండి! నేను అలాంటి అజ్ఞానిని కాను'' అనేవాడు. వెంటనే కాలేజీవాళ్ళు గట్టిగా ఉపన్యసిస్తూ నిష్క్రమించేవారు.

మిత్రులు కొందరయినా కలుసుకున్నప్పుడు అతనిని గురించి చర్చిస్తూండేవారు. ''ఏమిటి, బసంత్ ఇలా అయిపోయాడు? బాగా సినిక్‌గా మారిపోయాడా?'' అని ప్రశ్నించుకునేవారు. మరికొందరికి ఆ అభిప్రాయం నచ్చలేదు. ''అబ్బే! అదేంలేదు. అతడేదో ఆశాభంగంతో కుంగిపోతున్నాడు'' అని సమాధానపడ్డారు.

ఎంత విచిత్రం! బసంత్ ఉద్యోగం ఎందుకు చెయ్యాలి? స్నేహితులమధ్య మహోన్నత వ్యక్తిగా వెలిగిపోవడానికా? ఎవరైనా సరే, ''నువ్వు అంతవాడివి, ఇంతవాడివి'' అని పొగిడితేమాత్రం లాభమేమిటి? అలాగే అతనికి ఒకళ్ళని పొగడడం కూడా బొత్తిగా నచ్చదు. గొప్పవారి లక్షణం అంటే అదే కదా!

అంతేకాదు. తనకోసమని ఒకరిని ప్రార్థించడం కూడా ఆత్మగౌరవానికి లోపమే. ఏదీ సాధించలేకపోతే మాత్రం మునిగిపోయే దేమిటి? అతడు రొమ్ము విరుచుకుని తల పైకెత్తి తన శక్తిసామర్థ్యాల మీద తాను నిలబడగలడు. బసంత్‌ను ఆపదలో ఆదుకున్నామని ఎవ్వరు గొప్ప చెప్పుకోనక్కరలేదు. బసంత్ తన గౌరవంకోసం 'దేహీ' అని అర్థించాడని కాని, ప్రపంచం గౌరవించలేదని కాని ఇక ఎవ్వరికీ నోరెత్తడానికి అవకాశం ఉండదు. కోరికలేవీ ఫలించకపోవడంవల్ల బసంత్ ఆత్మహత్యకు ఉపక్రమించాడని ఎవ్వరు నిందించలేరు. బతికి ఉన్నంతకాలము అతడు ఒంటరిగానే జీవించాడు. ఎవ్వరి తోడ్పాటు అర్థించలేదు. కనకనే ఇక చనిపోతున్నాడు. ఉద్యోగం దొరకలేదన్న నిస్పృహతో బసంత్ ఆత్మహత్య చేసుకున్నాడని ఎవ్వరు అనలేరు. అంతేకాదు. అతడేదైనా ఉద్యోగానికి దరఖాస్తు పెట్టాడని కూడా ఎవ్వరు ఋజువు చెయ్యలేరు.

ఆ మాటమీద సమీర్ అప్పుడప్పుడు అంటూండేవాడు:

''ఎవరిదగ్గిరకయినా నువ్వు వెడితేతప్ప, వారు నీ సంగతి ఎందుకు పట్టించుకుంటారు?''

దానికి బసంత్ సమాధానం చెప్పేవాడు:

''ఒకరిదగ్గిరకి వెళ్ళడము, వారిని పొగడడము ఒక్కటే.''

''అయితే నీకు డబ్బు కావాలని ఎవళ్ళకయినా ఎలా తెలుస్తుంది? అసలు ఇక్కడ బసంత్ మిత్తర్ అన్న మనిషి ఉంటున్నాడని ఎలాగ వెల్లడి అవుతుంది?''

''వాళ్ళకి తెలియకపోతే నష్టపడేది ప్రపంచమే.'' బసంత్ ముక్తసరిగా సమాధానం చెప్పేవాడు. సమీర్ నవ్వకుండా ఉండలేకపోయేవాడు.

''బసంత్, నీవు ఎంత విచిత్రమయిన మనిషివి! ప్రపంచంలో ఎవ్వరు ఏది ఇవ్వరనీ, బలవంతంగా లాక్కోవాలనీ నీకు తెలియదు!''

''ఇదే ధర్మంగా మారిపోయిన ఈ ప్రపంచంలో పుట్టడమే ఒక పెద్ద తప్పు'' అనేవాడు బసంత్.

సమీర్, కళాశాలలో అతనితో కలిసి చదువుకున్న వాడుమాత్రమే కాదు. సన్నిహిత మిత్రుడు కూడా. బసంత్ తల్లి ఈ ధోరణికి చాలా చిరాకు పడేది. ఆమె అంటూండేది:

''అలాంటి కొడుకు పుడితేమాత్రం ప్రయోజన మేమిటి?''

ఒకసారి నందిని కూడా అన్నది:

''నీతో కనక చాలాకాలం కలిసిమెలిసి ఉంటే నేను కూడా పక్కా సినిక్ నైపోతాను.''

దానిమీద బసంత్, ''నిన్ను నువ్వు తక్కువ చేసుకోవడం కంటె మహాపాపమేమీలేదు'' అన్నాడు.

''నా అభిప్రాయాలు వెల్లడించడం నన్ను నేను తక్కువ పరుచుకోవడమా?'' అన్నది నందిని.

దానిమీద బసంత్ అన్నాడు:

''పిట్టలు, చెట్లు, కొండలు, గుట్టలు, నదులు తమ అభిప్రాయాలు వ్యక్తీకరించలేవు. అయినా మనిషి అధమం వాటి అభిప్రాయాలు తెలుసుకోవడానికయినా ప్రయత్నిస్తాడు.''

ఇక నందిని తన నవ్వు ఆపుకోలేకపోయింది.

''నీవు ఏమన్నా సరేగాని, నన్ను చెట్లతోను, పుట్టలతోను, పిట్టలతోను సరిపోల్చుకోకు. అది మానవజాతి కేమాత్రం గౌరవప్రదం కాదు.''

ఇప్పటికి రెండు ఉత్తరాలు పూర్తి అయ్యాయి.

ఇంకొక ఉత్తరం వ్రాయాలి. ఇది చిట్టచివరి లేఖ. తన మృత్యువుకు ఇతరులెవ్వరు కారణం కాదని పోలీసు కమిషనరుకు తెలియజెయ్యడం అవసరం.

అతనికి ప్రపంచంమీద కోపంకాని ద్వేషంకాని లేదు. బసంత్ మిత్తర్ అన్న పసివాడు ఒకనాడు నెమ్మదిగా ఈ ప్రపంచంలో ప్రవేశించాడు. తిరిగి ఇంకొకనాడు అదేవిధంగా నిష్క్రమిస్తున్నాడు. జనం తామున్న ఇళ్ళు మారి వేరు ఇళ్ళలోకి వెళ్ళిపోవడం లేదా? ఒక ఇల్లు బాగుండకపోతే వేరొక ఇంటికి వెళ్ళిపోతారు. తన ఆత్మహత్యా ప్రయత్నం ఇంచుమించుగా అటువంటిదే.

''మృత్యువును సుస్థిర ధైర్యంతో ఎదుర్కొనగలిగిన ధీరులు ధన్యులు'' అని టెన్నిసన్ మహాకవి సూక్తి వక్కాణించాడు.

సమీర్ మొదలయినవారికిది తెలియదు. వారు అటువంటి సూక్తులెన్నడు పఠించలేదు. అసలు ఎవ్వరికి చదవాలని శ్రద్ధే ఉండదు. ఉన్నా అటువంటి సూక్తులు తిన్నగా అవగాహన చేసుకోవాలన్న తహతహ ఉండదు. ఏవో కొన్ని గొప్ప ఉద్యోగాలు చేజిక్కించుకున్న వారందరు అమాంతంగా గౌరవనీయులై కూర్చోరు. అలాగే అయితే, ప్రతి మంత్రి ఒక ఋషి కావలసిందే! ఎన్నికలముందు వారందరు ఇంటింటికి వెళ్ళి ఓట్లకోసం పాకులాడతారు. బసంత్ ఎన్నటికి అటువంటి మంత్రి కాలేడు. అధమం ఇటువంటి ఓట్ల పద్ధతి అమలులో ఉన్నంతకాలము మంత్రి కాలేడు. వాస్తవానికి జననం మొదలుకొని మరణం పర్యంతము బ్రతుకు కొక నిరంతర దుఃఖ చక్రభ్రమణమే. ఈ చక్రభ్రమణానికి ఒక్కసారిగా అంతరాయం కలిగించేది మృత్యు సుఖం మాత్రమే. ఈ సంగతి సమీర్ మొదలయిన మిత్రులతో చెబితే వెంటనే వారతన్ని పక్కా సినిక్ అని అధిక్షేపిస్తారు. విద్యాపార్జనవల్ల ఒక్క వ్యక్తి సినిక్ అయితే చదువుకున్నవారంతా అదే గతికి చెందినవారన్నమాట! వారి వివేచన ఎంత విచిత్రమయింది! వారి విజ్ఞత అంతకన్నా సువిఖ్యాతమయినది! బ్రతుకు అంతం చేసుకోవడంకన్న గొప్ప ఆనందం ఇంకేమయినా ఉన్నదా?

బసంత్ పక్కనే ఉన్న షెల్ఫ్‌లోనుంచి ఒక పుస్తకం పైకి తీశాడు. ఆత్మహత్యను గురించి టాల్‌స్టాయి ఎక్కడో వ్రాసిన సూక్తి అతనికి ఆ క్షణంలో గుర్తుకువచ్చింది. కొన్ని పుటలు తిప్పిన తరవాత అది కనబడింది. ఆ పుస్తకంనిండా దుమ్ము పడి పొగ చూరినట్లుంది.

బసంత్ స్వయంగా తన చేతితో ఆ సూక్తికింద గుర్తు పెట్టాడు. కొంతకాలం క్రితం ఆ పుస్తకం చదివినప్పుడు అది జరిగింది. ఆ పుస్తకం ఎప్పుడో ఒకప్పుడు తనకు ఉపయోగపడగలదని ఎన్నడు అనుకోలేదు.

''ఆత్మహత్య అంతిమ రక్షణోపాయం. అది ఎల్ల

బతకడానికి ఒక క్రమము, ఒక పద్ధతి, ఒక నియమము ఇలాంటివన్నీ ఏర్పరుచుకొంటాడు మనిషి. చాలామట్టుకు వాటికి కట్టుబడి ఉంటాడు. అయినా గడవదు. అన్నిటినీ కాదంటాడు ఒకడు. బ్రతకనూలేడు. చావడం ఒక్కటే సార్థకం అవుతుంది. అందుకూ అవరోధం ఏర్పడితే?

బెంగాలీ మూలం:
**బిమల్ మిత్రా**

ఆంగ్లానువాదం:
**శ్రీమతి అంజలి సర్కార్**

తెలుగు అనువాదం:
**పి. గణపతిశాస్త్రి**

ఇంకా పొడుగు ఎదగండి



నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి లేదు. వివరములు ఉచితం.

TOTAL HEALTH
Azad Market (A.P.V.)
Delhi-6.



మీ జుట్టుకు నగలు, పూలు సింగారించండి కాని దానిని

కేశవర్ధిని

తో పోషించండి.

కేశవర్ధిని నిగనిగలాడే నిడుపాటి కేశములను పెంపొందిస్తుంది.

కేశవర్ధిని షాంపూతో

జుట్టును శుభ్రంగా, సువాసనగా ఉంచండి

హాజరుగా వాడటానికి

కేశవర్ధిని రెడీమిక్స్‌డ్ హెయిరాయిల్




కేశవర్ధిని ప్రాడక్ట్స్,
27, మాసిలామణిమొదలియార్ రోడ్డు,
మద్రాసు—14.


# ఆత్మహత్యా పూర్వ సంఘటన

ప్పుడు ఉన్నదే కనుక జీవితం దుర్భరం అనడానికి మనిషికి ఏమాత్రము హక్కులేదు.''

ఆ పంక్తులు లోలోపలినుండి దూసుకుపోగానే బసంత్‌కు నవ్వు వచ్చింది. ఎప్పుడో ఒకప్పుడు తనకు ఆత్మహత్యాధోరణికలుగగలదని టాల్‌స్టాయికి తెలుసునా? జీవిత పరిసమాప్తి దివసాన రైలులోనించి ఆయన్ని ప్లాట్‌ఫారమ్‌మీదికి తీసుకువెళ్ళారు. ఆ సమయంలో టాల్‌స్టాయికి "జీవిత శిక్షల్నిటిమధ్య, ఆత్మహత్య భగవంతుడు ప్రసాదించిన అత్యుత్తమవరం" అన్న సంగతి జ్ఞప్తికి వచ్చిందా?

ఏది ఏమయితేనేం?

అప్పటికి సూర్యాస్తమయం అయి చాలాసేపయింది. పోలీస్ కమిషనరుకు వ్రాసిన ఉత్తరం పూర్తిచేసి, కవరులో పెట్టి తపాలాబిళ్ళ అతికించాడు. స్లిప్పర్లలో కాళ్ళుపెట్టి, గదిలోనించి బయటికి వచ్చాడు. తలుపు తాళం వేశాడు. ఆ మూడు ఉత్తరాలు పోస్టుచేసి తిరిగి వద్దామని బయలుదేరాడు. పోస్ట్‌బాక్స్ అట్టే దూరం కాదు. అక్కడికి వెళ్ళి తిరిగి రావడానికి ఏవో నిమిషాలకంటె ఎక్కువసేపు పట్టదు.

గదినించి వతలికి రాగానే పిల్ల తెమ్మెర అతనిని ఆలన కౌగిలించుకున్నది. ఆహా! గాలి ఎంత హాయిగా వీస్తూంది! అది తిన్నగా బంగాళాఖాతంనించి బయలు దేరివచ్చింది. వీధిని పడి పోతున్న కుక్క ఒకటి అతనికి తగిలీ తగలనట్టుగా రాసుకుపోయింది. బసంత్ పక్కకి తప్పుకున్నాడు. 'అది పిచ్చికుక్క ఏమో' అని అనుమానించాడు. ఇది కుక్కలకు పిచ్చిఎక్కే సమయమా? కాదు. పిచ్చెక్కిన కుక్కలు మొరగవు. నెమ్మదిగా దగ్గిరికి వచ్చి చటుక్కున కాటువేసి వెళ్ళిపోతాయి.

బసంత్ ఇంకా కొంచెం ముందుకు నడిచి వెనక్కి తిరిగి చూశాడు. కాదు. అది పిచ్చికుక్క అయిఉండదు. అది ఆరోగ్యంగా ఉన్న సాధారణమయిన కుక్క. పోనీ, కాదనుకున్నా అది కరిస్తే మాత్రం? కారు ఏదయినా మీదనించి వెళ్ళిపోతే మాత్రం? ప్రమాద మేమిటి? అంతేకాదు. పిడుగు మొత్తినా మరి భయంలేదు.

ఇంటి యజమానురాలి కుమారుడు పక్కనించి నడిచి వెళ్ళిపోతూ బసంత్‌వైపు చూశాడు. బసంత్ మనస్సులో ఏమి ఉందో అత నెన్నటికి గ్రహించలేడు. మర్నాడు పోలీసులు వచ్చినప్పుడు అతడు ఒక సాక్షిగా ఉంటాడు. గతరాత్రి ట్రాములైనువైపు పోతూంటే బసంత్‌ను చూశానని చెబుతాడు.

మెల్లిగా ట్రాములైను దాటి కాలిబాటలో ప్రవేశించాడు. మూడు ఉత్తరాలు పోస్టుబాక్సులో పడవేశాడు. అతనికి ఒక్కసారిగా తేలిక పడ్డట్టు అనిపించింది. తాను అనుకున్నవన్నీ పూర్తిగా సక్రమంగా జరిగిపోయాయి. ఇంక అతన్ని ఎవ్వరు ఆపలేరు. ఇంక వెనక్కి అడుగు వెయ్యడానికి కూడా వీలులేదు. సరిగ్గా రేపు ఇదేవేళకు ఉత్తరాలన్ని చిరునామాదారులకు చేరిపోతాయి. వందిని చూడడానికి వస్తుంది. చిన్నతమ్ముడు అమ్మతోకలిసి టాక్సీలో ఒక్క ఉదుటులో వచ్చి వాలి పోతాడు. పోలీసు కమిషనరు కూడా వస్తాడు. సామాన్యంగా పోలీసు కమిషనరు ఇటువంటి వ్యవహారాలు వ్యక్తిగతంగా పరిశీలించడు. తన కింది ఉద్యోగిని పంపిస్తాడు. అక్కడి పోలీసు స్టేషన్‌కు టెలిఫోన్ చేస్తాడు. స్థానికంగా ఉన్న స్టేషను పోలీసులే ముందుగా వస్తారు. వచ్చీ రాగానే తాళం బద్దలు కొట్టి లోపల ప్రవేశిస్తారు.....ఆ తరవాత లోపల ప్రవేశించి.....

ఆ ప్రాంతంలోఉన్న వ్యక్తులనేకులు అదే దారమ్మట వెడుతున్నారు. కాని వారిలో ఎవరు అతన్ని పలకరించనే లేదు. బసంత్‌కు కూడా వారిలో ఎవ్వరితోటి మాట్లాడాలని అనిపించలేదు. ప్రపంచంలో అతడు పిలిచి పలకరించడానికి తగిన వ్యక్తి ఉన్నాడా?

రోడ్డు అవతలివైపున తూర్పుగా 'అమృత్ రెస్టారెంట్' ఉంది.

బసంత్ క్షణకాలం నిలిచి దానికేసి చూశాడు. ఆ హోటలు ప్రారంభించిన తరవాత దాని యజమాని బాగా పుష్కలంగా డబ్బు సంపాదించాడు. కాని అతనికి టాల్‌స్టాయి పేరు ఉచ్చరించమంటే ముచ్చెమటలు పోస్తాయి.

"హోటల్లో కాస్త ఇంతకంటె మంచి బల్లలు ఎందుకు వేయించకూడదు? నాలుగు రూపాయలు ఖర్చయితే మునిగిపోయిం దేమిటి?'' అని అమృత్ బాబుతో చాలా రోజులపాటు చెప్పాలని అనుకున్నాడు.

బసంత్ అసలు ఎవ్వరితోను మాట్లాడడు. అమృత్ బాబుతో అసలే మాట్లాడడు. దైనందిన వ్యవహారాలు యథాప్రకారంగా సాగిపోవాలి కనక లోపలికి వచ్చి తన స్థానంలో కూర్చుని నిమ్మకి నీరెత్తినట్టు, భోజనం ముగించుకుంటాడు. అఖరికి కూరలో ఉప్పు చాలక పోయినా అతనికి ఫిర్యాదుచేసే అలవాటు లేదు. ఇలాంటి వాటి కన్నింటికి ఫిర్యాదులు చెయ్యడం మొదలుపెడితే ఎన్నో గొడవలు ఏకరువు పెట్టాలి. ప్రతి చిన్న విషయానికి ఈ ఫిర్యాదులకు అంతు ఎక్కడయినా ఉన్నదా? నలువైపులనించి అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలు ఎడతెగకుండా నడుస్తూనే ఉన్నాయి. వీటి అన్నింటిని దారిలో పెట్టడం సాధ్యమా? ఉప్పు వెయ్యని కూరతోనే నాలుగు మెతుకులు కలిపి నిశ్శబ్దంగా నిష్క్రమించడంలోనే ఎక్కువ మనశ్శాంతి లభిస్తుంది. నిజానికి ఈ ఫిర్యాదులకు, సణుగుళ్ళకు అంతు ఎక్కడా కనబడదు. ఒకవేళ ఫిర్యాదులు చేసినా ప్రయోజనం కనబడడంలేదు. కనకనే బసంత్ ఈ లోకంలోనించి వైదొలగిపోతున్నాడు.

"మీరు భోజనం చేస్తారా? వంట అంతా పూర్తి అయింది.''

బసంత్ లోపలికి వెళ్ళి తెరకట్టిన ఒక చిన్న గదిలో కూర్చున్నాడు. హోటలు అంతా చాలావరకు ఖాళీగానే ఉంది. ఆ హోటల్‌లో ప్రతిదినము భోజనం చేసేవాళ్ళు ఇంకా రావడం మొదలుపెట్టలేదు.

"అన్నం, చేపలకూర, వేపుడుకూర ఏదో నెంబరు టేబిల్‌దగ్గిర పెట్టు.''

అమృత్‌బాబు గొంతెత్తి వడ్డించేవారికి చెబుతూన్న మాటలు బసంత్ చెవిని పడ్డాయి.

అన్నం వడ్డన అయిపోగానే అమృత్‌బాబు బసంత్

కూర్చున్నచోట బల్లమీదికి రవంత వంగి క్షమాపణ పూర్వకంగా చేసుకున్నాడు:

"బసంత్ బాబూ, ఈవేళ పప్పు మాడిపోయింది. మీరేమి అనుకోకండి. వంటవాడికి రూపాయి జరిమానా వేశాను....."

ఆయన కూడా రేపు తన పంచాయితీ దగ్గర సాక్షిగా వ్యవహరిస్తాడు. ప్రాణాలు తీసుకోకపూర్వం సాయంకాలం బసంత్ తన హోటలుకు వచ్చి కడుపు నిండా అన్నం తిన్నాడని రేపు పోలీసుల ఎదట అమృత్‌బాబు సాక్ష్యం ఇస్తాడు.

ఎంత చిత్రం! గిన్నె అడుగున ఉన్న పప్పు మాడిపోయినా, కూరలో ఉప్పు వెయ్యకపోయినా ఈవేళ బసంత్ రవంతయినా లక్ష్య పెట్టలేదని అమృత్‌బాబుకు ఏమాత్రము తెలియదు! కాని బసంత్ ఆ అన్నం అంతా ఎలాగ తినగలడు? అతను ఆవేళ ప్రతి రోజు తిన్నంత అన్నమే తిన్నాడు.

"అమృత్‌బాబూ, మీకు నేను ఎంత సొమ్ము బాకీ ఉన్నాను?"

అతడు ఆ ప్రశ్న విని నిలువునా నిర్ఘాంత పడ్డాడు. కళ్ళు పెద్దవిచేసి బసంత్‌వైపు చూశాడు.

"మీరు అంటున్నది యేమిటి?"

"నేను మొత్తం ఇవ్వవలసినది అంతా ఇచ్చివెయ్యాలని అనుకుంటున్నాను. అంతా కలిపి మీకు ఎంత సొమ్ము ఇవ్వాలి?"

అమృత్‌బాబు కంగారుగా అన్నాడు:

"ఏమండీ! పప్పు మాడిపోయినంతమాత్రాన మీరు ఇక్కడ భోజనం చెయ్యడం మానెయ్యాలా? అశ్రద్ధగా వంట చేసినందుకు వంటవాడికి రూపాయి జరిమానా వేశానని మీతో చెప్పలేదా?"

"అబ్బే! అది కాదు! నేను ఇక్కడినించి వెళ్ళిపోతున్నాను."

"నెలాఖరు ఇంకా చాలా రోజులు ఉంది....సరే, నేను ఆ వంటవాడికి రెండు రూపాయలు జుల్మానా వేస్తాను. ఏమినా! మీరు చాలాకాలంనించి ఈ హోటలులో భోజనం చేస్తున్నారు. ఇటువంటివారు మామీద కోపపడటం న్యాయమేనా? ఇంటిదగ్గర కూడా ఒక్కొక్కప్పుడు పప్పు మాడిపోతూ ఉంటుంది కదా!"

"దయచేసి ఇవ్వవలసిన సొమ్ము ఎంతో త్వరగా లెక్క కట్టించండి. నాకు బొత్తిగా వ్యవధిలేదు."

కొన్ని ఏళ్ళనించి బసంత్, అమృత్‌బాబు హోటలులో భోజనం చేస్తున్నాడు. [illegible] సరిగ్గా [illegible]. మొట్టమొదట ఆ హోటలు భోజనాన్ని గురించి అతనికి ఏమయినా అసంతృప్తి ఉన్నా, ఇప్పుడటువంటిది ఏమీ మిగలలేదు. అంతే కాదు. ఇప్పుడు అతనికి ఏ వ్యక్తిమీద, ఎటువంటి అసంతృప్తి లేదు. అంతలోనే తేనుపు వచ్చింది. భోజనం కొంచెం బరువయింది. మితిమీరి భోజనం చెయ్యకూడదని బసంత్ ఎక్కడో చదివాడు. అధమం కడుపులో కొంత భాగమయినా ఖాళీగా ఉంచాలి. లేకపోతే గుండెమీద బరువు ఎక్కువవుతుంది.

మొత్తం సొమ్ము తీసుకునే సమయంలో అమృత్‌బాబు ఎంతో చిన్నబుచ్చుకున్నాడు. బసంత్ చాలాకాలం నించి ఆ హోటల్లో భోజనం చేస్తున్న ఖాతాదారు. అమృత్‌బాబు కూడా తన మరణవార్త వినగానే వెంటనే అక్కడికి వస్తాడు. లేకపోతే హోటలులోనే గల్లాపెట్టె ముందు కూర్చుని తన సంగతి విని కొంచెం విచారిస్తాడు.

"పాపం, ఆ పెద్దమనిషి ఎన్నడు వర్లెత్తుమాట అనేవాడు కాదు. నిమ్మకి నీరెత్తినట్టు తన భోజనం ముగించుకుని వెళ్ళిపోయేవాడు. బసంత్ చాలా విచిత్రమయిన వ్యక్తి."

అయినా జిజ్ఞాస తీరని ఆ హోటలులో భోజనం చేసే ఇంకొక ఖాతాదారు అంటాడు:

"ఈ ఆత్మహత్య జరగడానికి అసలు కారణం ఏమిటి? ఏదైనా ప్రేమ వ్యవహారంలో పడ్డాడా?"

"ఈ రోజులలో అలాంటివి లేనివా డెవడు? ప్రతివాడు ప్రేమికుడే! ఇంతకీ ఇతనాడు ఏమి చేస్తున్నట్టు? ...అవునవును! పట్టి నిరాశవల్లే ఇటువంటివి అన్నీ జరుగుతూంటాయి. రోజురోజూ నిరుద్యోగ సమస్య పెచ్చుపెరిగిపోతూంది. ప్రభుత్వం అసలు దాని మాటే పట్టించుకోవడంలేదు."

ఆ తరవాత అందరూ కలిసి ప్రభుత్వ దుష్పరిపాలన దుయ్యబట్టడం ప్రారంభిస్తారు.

"యువకుల కింక భవిష్యత్తు ఏమిటి? కాదండీ! బ్రిటిషువారే ఈ దేశాన్ని ఇంతకంటె ఎంతో బాగా పరిపాలించారు. బియ్యం ఖరీదు మణుగు 27 రూపాయలదాకా పెరిగిపోయింది. ఇంక జనం ఏమి తింటారు? ఇక ధనవంతుల ధోరణి చూడండి! వాళ్ళు ప్రతి సంవత్సరము తమ పాత కార్లు మార్చివేసి కొత్త కార్లు కొంటున్నారు."

వారి సంభాషణ అలాగలాగ సాగిపోతుంది.

ఇంటికి తిరిగివస్తూ బసంత్ తన సంగతి తలుచుకుని ఎంతో సిగ్గుపడ్డాడు. ఈపైన ఏదయినా ఒక వార్తాపత్రిక 'నిరుద్యోగ యువకుని ఆత్మహత్య' అన్న శీర్షికతో తన మరణవార్త ప్రకటించవచ్చును. ఇటువంటి స్వల్ప కారణానికి ఆత్మహత్య తలపెట్టడం నిజంగా గొప్ప తలవంపే. ఇటువంటి చిన్న ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఇతరుల ఎదట తన్ను తాను ఎంతో కించపరుచుకుంటున్నాడు! ఇంతకాలము ప్రపంచంలో తన ఉనికిని గూర్చి ఇతరులు అంతగా పట్టించుకోకపోవచ్చును. కాని, మరణించిన తరవాత పైవాళ్ళు ఏమి పట్టించుకోకపోవడం చాలా సిగ్గుపడవలసిన సంగతి. ఆ ఆలోచనే ఎంతో అవమానకరంగా ఉంది! బ్రతికి ఉన్నంతకాలము బసంత్ అవమానాలన్నింటినుండి కొంత దూరంలోనే తొలగిపోయాడు. అందుచేత చనిపోయిన తరవాత అవమానాలన్నీ తన నెత్తిమీద విరుచుకు పడగలవన్న ఆలోచన అతని కెంతయినా దుర్భరం అయింది. అయితే మరణించిన తరవాత జనం తనని గౌరవించినా, అవమానించినా ఒకటే. కనక అతడిక ఆ గొడవే పట్టించుకోదలుచుకోలేదు. ఇంకా తాను ఈ స్వల్ప విషయాలను గురించి ఎందుకు ఆలోచించాలి?

బసంత్ తిరిగి తన గదికి వచ్చిన తరవాత ఇంకొక లేఖ వ్రాయాలని సంకల్పించాడు. అది చాలా జాగ్రత్తగా వ్రాయాలి. ఇది ప్రత్యేకించి ఎవ్వరిని ఉద్దేశించి వ్రాయవలసిన ఉత్తరం కాదు. తన సంగతి వెల్లడించే ఒక ప్రకటన మాత్రమే. ఇది అందరిని ఉద్దేశించిన లేఖ.

"మీరు ఎవ్వరు కనీసం జీవించడానికి కూడా నాకు హక్కు ఇవ్వలేదు. హాయిగా బతకడానికని ఇతరుల నోటి ముద్ద లాగివేసే పద్ధతులలో మీకుమల్లే నేను చాకచక్యం గడించుకోలేను. ఆ విధమయిన జీవితం అంటే నాకు చాలా అసహ్యం! తోటివా రందరికి జీవించే హక్కు ఉంటే తప్ప ఎవ్వరికి ఊపిరి పీల్చే హక్కు లేదని నా గట్టి నమ్మిక. ఒకరి మార్గం సుగమం చెయ్యడానికని పదిమంది గొంతులు నులిమించే సంస్కృతి ఎన్నడు నేను గుర్తించలేను. కనకనే నా చేతులలోనే నేను జీవించే హక్కు తొలగించివేసుకుంటున్నాను. నా మృతికి ఎవ్వరు బాధ్యులు కారు. సుస్థిరమయిన హృదయంతో, చక్కని ఆరోగ్యంతో నేనే..."

మరుక్షణంలోనే తలుపు తట్టిన చప్పుడయింది.

ఉత్తర క్షణంలోనే బసంత్ కలము, కాగితము రహస్యంగా ఒక పక్కన దాచివేశాడు. ఇంత రాత్రివేళ ఎవరు వచ్చారు? ఎవరికయినా తన వ్యవహారం అంతా తెలిసిపోయిందా?

బసంత్ తన గది అంతా జాగ్రత్తగా పరిశీలించాడు. తన సంకల్పం వ్యక్తీకరించే గుర్తు లేవయినా అక్కడ ఉన్నాయా?

అతడు తలుపు తెరిచేసరికి నసీర్ లోపల ప్రవేశించాడు.

"ఇదేమిటి? నువ్వు ఈపాటికి నిద్రపోతూ ఉంటావని అనుకున్నాను. నీ కిప్పుడు నిద్రాభంగం కలిగించవద్దని లక్ష్మి చెప్పింది. నేను పొద్దున్న వచ్చినా బాగానే ఉండు ననుకో. కాని, ఈ శుభవార్త నీకు రాత్రికి రాత్రే చెప్పాలని అనుకున్నాను..."

బసంత్ నిర్ఘాంతపోయాడు. నసీర్ సిగరెట్ ముట్టించాడు.

"అయితే ఈ ఎండాకాలంలో కిటికీలు, తలుపులు ఎందుకు బిగించివేశావు? తెరు, తెరు..."

బసంత్ కొంచం విసుగ్గా అడిగాడు:

"ఇంతకూ నువ్వు వచ్చిన పని ఏమిటో చెప్పవేం?"

"ఆ ఉద్యోగం ఇప్పుడు నీ ఒళ్ళో పడింది."

"ఉద్యోగమా!"

బసంత్ లోలోపల మండిపడ్డాడు. నసీర్ తన కో

## శ్రీ ఎ. మహాదేవశాస్త్రి
## మృతి

లోగడ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ధారావాహికంగా ప్రచురితమైన 'సత్యప్రభ' రచయిత, కీర్తిశేషులు కావ్యకంఠ గణపతి మునీంద్రుల కుమారులు అయిన శ్రీ ఎ. మహాదేవశాస్త్రి (వాసిష్ఠ) 1966 మార్చి 20 వ తేదిని ఖర్గపూర్‌లో ఆకస్మికంగా మృతి చెందారని ప్రకటించడానికి చింతిస్తున్నాము. వారి కుటుంబానికి మా సానుభూతి అందజేస్తున్నాము.

—ఎడిటర్

ఉద్యోగం సంపాదించడము, తాను అది కిమ్మనకుండా అంగీకరించడమూనా?

ఆ పైన అన్నాడు:

"ఒక ఉద్యోగం ఇప్పించి నీవు నా కొక మహోపకారం చేస్తున్నట్లు అనుకుంటున్నావేమో! ఉద్యోగం దొరక్కపోతే నేమన్నా మలమల మాడి చచ్చిపోతున్నానా?"

"అబ్బే! అది కాదు. నేను అలాగ ఎందు కను కుంటాను? కాని, ప్రభుత్వం కూడా డిగ్రీలున్న సమర్థులు కావాలని ఆత్రపడుతూంది. పెద్ద జీతాలు ఇచ్చినా సమర్థులయినవాళ్ళు దొరకడం లేదు."

# ఆత్మహత్యా పూర్వ సంఘటన

"అసలు ప్రభుత్వంలో తగిన శక్తిసామర్థ్యాలున్న వాళ్ళు ఎంతమంది ఉన్నారు? నీవుట్టుకు నువ్వు 15 వందల రూపాయలుపైగా సంపాదిస్తున్నావు. నీకు అంత పెద్ద జీతం తీసుకోడానికి అర్హత ఎక్కడిది? ప్రభుత్వంలో మీ మామగారు ఉన్నారు కనుక కాని, లేకపోతే నీకు అంతటి పెద్ద ఉద్యోగం ఎప్పు ఉండేదా?"

తిరిగి అదే ధోరణి!

చిట్ట చివరికి బసంత్ నిష్కర్షగా చెప్పివేశాడు:

"నేను ఈ ఉద్యోగానికి ఒప్పుకోవడంలేదు. గొప్పకి అంగీకరిస్తే ఒక దరఖాస్తు పెట్టాలి. అంటే ఏరి కోరి అవమానం నెత్తిమీదికి తెచ్చుకోవడం అన్న మాట!"

"అయితే ఎంతకాలం నువ్వు ఇలాగ కాలక్షేపం చేస్తావు? చచ్చి చెడి మూడో తరగతిలో పరీక్ష పాసయిన ఆ హరిశంకర్ ఇప్పుడు ఎంత మంచి ఉద్యోగం సంపాదించాడో తెలుసునా? అతగాడు కూడా ఇప్పుడు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్గా కూర్చున్నాడని తెలిసింది."

"దానికేం? అతగాడికి ఎవరో కొంతమంది పెద్దలు మద్దత్తు ఇస్తున్నారన్న మాట! బహుశః మంత్రి ఎవడో వెనకాల ఉన్నాడేమో!"

"లేరు. ఎవ్వరు లేరు! కాళ్ళకు బలపాలు కట్టుకొని తిరిగి అతి కష్టంమీద ఈ ఉద్యోగం సంపాదించాడు. అధికారులలో అతడు అర్థించనివాడెవడు లేడు."

దానిమీద బసంత్ వ్యాఖ్యానించాడు:

"అయితే నువ్వు నాకు హరిశంకర్‌తో సాపత్యం తీసుకువస్తున్నావన్న మాట!"

"అబ్బే! నేను అందుకోసం చెప్పలేదు. అంటే ఇంటి దగ్గర చేతులు ముడుచుకుని కూర్చుంటే నీకు ఉద్యోగం ఎవరు ఇస్తారు?"

"నేను ఉద్యోగం కోసం పాకులాడుతున్నానన్న నిశ్చయం నీకు ఎలాగ కలిగింది?"

"నీవు ఈ ఉద్యోగం అవసరం లేదనుకోవచ్చును. కాని, ప్రభుత్వానికి నువ్వు కావాలి. ఇది చాలా మంచి ఉద్యోగం. నువ్వు దరఖాస్తు కూడా పెట్టుకున్నక్కరలేదు. మిగిలిన తతంగం అంతా నేను చూసుకుంటాను. నీ ఉద్యోగం ఏడు వందల రూపాయలతో ప్రారంభించి క్రమక్రమంగా 15 వందలదాకా వెడుతుంది. పైగా దీనికి పై అధికార్లు అంటూ ఎవ్వరు లేరు."

"నా కోసం నువ్వు ఈ పాట్లన్నీ ఎందుకు పడతావు?"

"లేకపోతే పైవాళ్ళు ఎవళ్ళయినా ఈ పాటికి ఈ ఉద్యోగం కాస్తా తన్నుకుపోయి ఉండేవాళ్ళు. ఎందుకు పనికిరానివాడు ఒకడు ఉన్నాడు. వాడు మన న్యాయశాఖ సలహాదారు బావమరిది. వాడు కేంద్రంలో అధిష్ఠాన వర్గం నుంచి ఒక గట్టి సిఫారసు పట్టుకువచ్చాడు."

బసంత్ మాట్లాడలేదు.

సమీర్ మళ్ళీ మొదలుపెట్టాడు.

"ఈమధ్యను కేంద్రంనుంచి వస్తూన్న సిఫారసుల మీద రాష్ట్ర మంత్రులలో చాలా అసంతృప్తి బయలుదేరింది. వీటివల్లకాని అడపా దడపా ట్రంక్ టెలిఫోన్ద్వారా ఈ వ్యవహారాలలో సంప్రతింపులు జరుగుతున్నాయి. కాని, ఆ అభ్యర్థులు లోపలో లేకపోవడం మూలాన ప్రభుత్వ పరిపాలన బాగా అపకీర్తి పాలవుతూంది. ఈ పరిస్థితులలో నేనే నీ పేరట ఒక దరఖాస్తు వ్రాసి మిగిలిన తతంగం అంతా నడిపించమని మా మామగారితో చెప్పాను. ఇప్పుడు సర్వీస్ కమిషన్ కూడా నీ పేరు అంగీకరించింది."

అయినా బసంత్ తన అభిప్రాయం చెప్పలేదు.

సమీర్ తిరిగి హెచ్చరించాడు:


కాశ్మీర్ బొకె టాల్క్‌తో గంటల తరబడి పరిమళవంతముగాను తాజాగాను వుండండి

పూవలె తాజాగాను పరిమళంగాను వుండే కాశ్మీర్ బొకె టాల్క్ మిమ్మల్ని మవాసనలతో నింపుతుంది. దాని చల్లదనాన్ని, పూలరేకులలాంటి మృదు స్పర్శను, మనోరంజకమైన పరిమళాన్ని మీ చుట్టు ప్రక్కలంతా అనుభవించండి. గంటల తరబడి కూడా ఎక్కువ సేపు నిలచే కాశ్మీర్ బొకె టాల్క్ పరిమళపు పూల మేఘము వలె మిమ్మల్ని ఆవరించినట్లుగా అనుభూతిని పొందుతారు.






కాశ్మీర్ బొకె టాల్క్ అత్యుత్తమంగా సౌందర్యపరచే టాల్క్ మాత్రమే కాదు. అది శిశువుకొరకు కూడా అమృతమైనది. మీ ఇద్దరూ ఉపయోగించగలిగే పౌడర్ అందుబాటులో ఉండటం చాలా మేలు.




కాశ్మీర్ బొకె

పురుషులు అమితంగా ఇష్టపడే పరిమళమైన టాల్కం పౌడరు

కాల్గేట్ వారి ఒక నాణ్యమైన ఉత్పత్తి

CBG 21.TEL.

"ఇదిగో, కాస్త నా మాట విను. మళ్ళీ నీకు ఇలాంటి అవకాశం మళ్ళీ లభించదు. తెలిసిందా?"

"అదే కాని, మీ మామగారు నా కోసమని ఇంత పక్షపాతం ఎందుకు చూపించారు? నేను ఆయన్ని ఎరుగను. ఆయనకూ నా పేరు తెలియదు. మళ్ళీ నా కోసం ఆయన్ని ఎందుకీ ఉపకారం చెయ్యమని అడిగావు?"

నస్రుల్లో ఆ మనిషి ఫలితంపట్ల, అక్కడికి తానేదో గొప్ప ఉద్యోగి కాబట్టి ఆశ పడినట్టుగా అదే సమయంలో బసంత్ కు హఠాత్తుగా గుర్తు వచ్చింది. ఒకా కాలో చదువుతున్న రోజుల బసంత్ మొదటి ఎక్కువో స్కాలర్‌షిప్పు రాగానే తల్లి ఎంతో ఉప్పొంగిపోయింది. కాని, అతన్ని పెంచి పెద్దవాణ్ణి చెయ్యడానికి ఆమె ఎన్ని అవస్థలు పడింది! కాని, చివరికి ఆఖరి పెద్ద రోగంలో తల్లిని ఆదుకోలేకపోయాడు. అందుకోసం అప్పటి నుండి ఆమె కోసం ఏంతో మనస్తాపం పడిపోయాడు.

"ఇప్పుడు నువ్వు ఉద్యోగానికి అంగీకరించకపోతే ముందు ముందు మరి కొన్ని ఇబ్బందులు కలుగుతాయి." నసీర్ తిరిగి హెచ్చరించాడు.

"ఎందుకేం?"

"అంతర్జాతీయంగా పక్షపాతాలవల్ల ఆ ప్రభుత్వ శాఖ అంతా అల్లకల్లోలంగా తయారవుతుంది. నువ్విచ్చే ఒకటి ఉత్తరానికి సమాధానం వ్రాయడానికి కూడా ఆరు నెలలు పడుతుందని నీకు తెలియదా? మిగిలిన ఆఫీసుల్లో ఇదే వ్యవహారం ఇలాగే సాగుతుంది. ఇంతా చేస్తే ఉన్న మంత్రులు ఎంతమంది? కాని, వాళ్ళ ఉద్యోగాలలో సెక్రటేరియట్ అంతా నిండి పోయింది."

అంతవరకు మాట్లాడక ఊరుకున్న బసంత్ ఇక ఊరుకోలేకపోయాడు.

"నీ ఈ ఉద్యోగంలో చేరినా పరిస్థితి మెరుగుపడదు లే."

"ఎందుకేం? కాలేజీ యూనియన్‌లో ఉండి నువ్వు ఎంతో బాగా పని చేశావు కదా?"

"కాని, నాకు ఒకరిని పొగడటం అంటే బొత్తిగా కిట్టదు. అందుచేత వాళ్ళందరూ నాకు శత్రువు లవుతారు. ఎమ్. ఎల్. ఏ. లను, సెక్రటరీలను అను సరించక ఉండకపోతే నా ఉద్యోగం నిలబెట్టుకోవడం ఎలా సాధ్యమవుతుంది?"

దానిమీద నసీర్ మళ్ళీ అన్నాడు:

"నీ ఉద్యోగం ఖాయం అయిన తరవాత నిన్ను ఎవరు తీసేస్తారు? అదీకాక మంత్రివర్గంలో ఒక పక్షం మనకు మద్దతుగా ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెసులో రెండు పక్షాలు ఏర్పడ్డాయి. అందులో మా మామగారికి రెండు పక్షాలమీద గట్టి పట్టు ఉంది."

"కాని, ఎవరో ఒకరి మోచేతికింద పని చెయ్యడం నాకు ఇష్టం లేదు. ఇల్లాగ ప్రశాంతంగా జీవితం గడపడమే నాకు ఇష్టం."

"ఇదిగో, బసంత్, ఈ కీకే ఈ సంపువల్ల లాభ మేమిటి? అప్పుడే మనం పెద్దవాళ్ళమయ్యాము. అన్యాయము, పక్షపాతం లేని ప్రదేశం ప్రపంచంలో ఎక్కడయినా ఉందా? అమెరికా సంగతి ఏమిటి? రష్యాలో మాత్రం జరుగుతున్న దేమిటి? ఇక జపాను, చైనా, బర్మా, ఈజిప్టు, పాకిస్తానుల సంగతి చెప్పనే అక్కర లేదు! ఏ ధోరణి మనస్తత్వం కల మనుష్యులంతా చేతులు ముడుచుకుని కూర్చుంటున్నారా? లేక మానవు ఈ గొడవలన్నీ ఆలోచిస్తుంటే చివరికి ఆత్మహత్య చేసుకోవాలని కూడా బుద్ధి పుడుతుంది. నిజం చెప్పాలంటే ఒక్కొక్కప్పుడు నాకే ఆత్మహత్య చేసుకోవాలని అనిపిస్తుంది. ఇక జీవించాలని ఉండదు."

బసంత్ అనిపించాడు.

"నీకు నిండుగా జీవించాలని లేదా?"

"ఈ భూమిమీద ఎవరికి బతకాలని ఉంటుంది? అణుబాంబులు, అస్త్రశస్త్ర ప్రయోగాలు—ఇవన్నీ చూస్తుంటే ఇక బతకాలన్న ఆశ ఏమి ఉంటుంది, చెప్పు? ఈ పరిస్థితులలో మనలాంటి వాళ్ళ సంగతి ఎవరు పట్టించుకుంటారు? అసలు మనం వీటి గొడవే పట్టించుకోవాము. వీటిని గురించి ఆలోచిస్తుంటే బుర్ర ఉన్న మతి కూడా పోతుంది. అదీకాక ఒంటరిగా జీవించలేము. ఈ రోజులలో ఎవడయినా గొప్ప పదవిలో ఉంటే వాడికి అందరు వంగి వంగి దణ్ణాలు పెడతారు. అవకాశం పడిపోయినవాణ్ణి అందరు ఆడి పోసుకుంటారు."

నసీర్ చదివేందుకు అలాగే మాట్లాడాడు. అతని చెప్పుడు పూర్తిగా చెప్పడానికి కూర్చోవడం అలవాటే. ప్రభుత్వ యంత్రం చక్రం తిప్పే ప్రముఖులు చాలా మంది ఉన్నారు. వీరు అందరు చక్కగా మనిషిట్లే కలకత్తా వడి నిక్కమీద పెద్ద పెద్ద అందమయిన కారు లలో ఊరేగుతుంటారు. నిజమయిన ప్రముఖ వ్యక్తు లంటే వారే!

ఆ పైన నసీర్ లేచి నిలుచున్నాడు.

"ఆలస్యం అయిపోతుంది. నే నింక వెడతాను. కాని నేను చెప్పిన ఉద్యోగం నీకు వందతో ప్రారంభమై 15 వందలదాకా వెడుతుందన్న మాట మాత్రం మరిచి పోకు. రేపు సరిగా ఉదయం పది గంటలకు మా ఆఫీసుకు రా. నీ ఉద్యోగానికి అంతా సిద్ధంగా ఉంది. ఒక చిన్న పోస్టు ఉన్నట్టు మాత్రమే మిగిలింది. ఇది ఒక పెద్ద అడ్డంకి ఏమి కాదు. దానికి సంబంధించిన మంత్రి మా మామగారు దగ్గరిచిన పిడికిలిలో ఇరుక్కుని ఉన్నారు. అతగాడు మరి నోరు మెదపడు. మా మామగారు ఎన్నికల సమయంలో ఆయనకు 30 వేలు అందేటట్టు చేశారు."

నసీర్ గదిలోనుంచి వెళ్ళిపోయాడు. అతని కారు బయలుదేరుతున్న చప్పుడి కూడా వినిపించింది. ఇటీవలే అతడు పాత కారు అమ్మివేసి కొత్త కారు కొన్నాడు.

బసంత్ తన గదిలోకి వచ్చి కుర్చీమీద మేను వాల్చాడు. ఈ మనుష్యు లందరు నిండుగా తెలిసినయిన వాళ్ళూనా? ఉద్యోగం ప్రారంభంలోనే ఏడు వందల రూపాయల జీతం! అతడు లేచి కూజాలో మంచినీళ్ళు తాగాడు. అమ్మతయారు హోటలులో కూర కారం నసాళం అంటింది. జీతం ఏడు వందలతో ప్రారంభించి 15 వందలదాకా వెడుతుంది. ఎంత చిత్రం! ఎంతటి చచ్చు దద్దమ్మలు! ఎంతటి పచ్చి మోసగాళ్ళు! ఈ మనుష్యులకు అందరూపాయలయినా తీసుకునే అర్హత లేదు! వీళ్ళే నెలకు 15 వందలు స్వాహా చేస్తున్నారు!

తెల్లవారేసరికి నసీర్‌కు ఈ వార్త తెలిసిపోతుంది. అతడు ఏమయినా అనుకోనీ! ఇంక ఆళ్ళే వ్యవధి లేదు. ఇక చనిపోవడానికి ఎంతోసేపు పట్టదు. పొటాసియం



పసికందు

కత్తిరింపు చిత్రం—కోరా సీతామహాలక్ష్మి (క్రోసూరు)

సైనైడ్ ఎక్కడనే సిద్ధంగా ఉంది. చచ్చిపోవడానికి ఒక్క క్షణం కూడా పట్టదు. అది గొంతుదాకా కూడా పోనక్కరలేదు. బసంత్ పొటాసియం సైనైడ్ పొడి పక్కగా ఉన్న గ్లాసు నీళ్ళలో కలిపాడు. ఆ గ్లాసు బల్లమీద పెట్టాడు. ఇంకా చిన్న పనులు కొన్ని చెయ్య వలసి ఉన్నది. ఒక్కటి రెండు వస్తువుల వ్యవహారం తేల్చి వెయ్యాలి. అవి అంతగా ఖరీదయినవి కావు. మొట్ట మొదటిది బంగారు రిస్టువాచీ. స్కాలర్‌షిప్పు డబ్బు పెట్టి అది కొన్నాడు. అప్పుడు దాని ఖరీదు 180 రూపాయలే. ఇప్పుడది మూడువందల రూపాయలకు తక్కువ ఉండదు. రెండవది ఉంగరం. అది వందిని బహుమతి. ఆమె తన సాదా ఖర్చులన్నీ తగ్గించుకుని ఆదాచేసి బసంత్‌కు కొని ఇచ్చింది. ఎంత తక్కువగా అంచనా వేసినా దాని ఖరీదు 150 రూపాయలదాకా ఉంటుంది. వాచి, ఉంగరము కలిపితే 450 రూపాయలు అయింది. ఆపైన అతని దగ్గిర 50 రూపాయలు ఉన్నాయి. ఇక మిగిలిన సొమ్ము అంతా అంతే. ఇదంతా తల్లికి చెందాలని వ్రాయడం మంచిదని బసంత్ సంకల్పించు కున్నాడు. ఒక కాగితం తీసుకుని వ్రాయడం మొదలు పెట్టాడు.

హఠాత్తుగా తలుపు తట్టిన చప్పుడు అయింది.

ఇంత అపరాత్రి వేళ ఎవరు వచ్చారు? ఎవ రా వ్యక్తి?

బసంత్ గ్లాసు ఒక పక్కన పెట్టి తలుపు తీశాడు. కాని, ఎవ్వరు కనపడలేదు. అయితే తలుపు తట్టిన వా రెవరు?

బయట హాయిగా చల్లగాలి వీస్తోంది. అది అతన్ని కౌగిలించుకుని శరీరాని కంతటికీ ఉప శాంతి, ఆహ్లాదము కలిగించింది. ఇంతకుమునుపు బసంత్ అపరాత్రి వేళ అలాగ నిలబడి కలకత్తా నగరం పరిశీలించలేదు. పగలంతా చచ్చు నైచ్యాలతో సతమతమయిన ఆ మహానగరం అంతా ఆ సమ

మూసివేశాడు. మరికొంతసేపటికి ఆ వ్యక్తి అతణ్ణి నల్లిని నలిపినట్లు నలిపివేస్తున్నాడు. బసంత్‌కు తా నొక మాంసపు ముద్ద అయిపోతున్నానేమో అన్నంత దారుణ యాతన కలిగింది.

చాలాకాలంనుంచి బసంత్ మిత్తర్ దురదృష్టానికి, దుర్నిరీక్ష్యమయిన విధికి, సంఘానికి, నాగరితకు ఎదురుపడ్డ ఏకాకిగా నిలిచి ఎడతెగని తీవ్ర సమరం కొనసాగిస్తున్నాడు! ఒక్క మాటలో ఉన్నది ఉన్నట్టు చెప్పాలంటే జీవితం అంతా అంతులేని ఒంటరితనానికి ఎదురుగా నిలిచి తీవ్రమైన పోరాటం కొనసాగిస్తున్నాడు. నాగరికత అతనికి విద్య ప్రసాదించింది. మంచి చెడ్డల వివేచనకు, ఎన్నికకు అవసరమయిన మేధ బహూకరించింది. కాని, సంఘం అతన్ని పట్టి కుష్ఠరోగిలా, అస్పృశ్యుడుగా బహిష్కరించింది. దైవం అతని జీవితంలో ఎన్నెన్నో ఎగుడు దిగుడులలో తిప్పి నిర్విరామంగా వేధించింది. ఇక ప్రపంచ సృష్టికర్త సమస్త మానవజాతి నుండీ అతని వేరుచేసి, దుర్భరమయిన ఒంటరితనం అన్న క్రూరశిక్ష విధించాడు! ఇలాగ అన్నీ, అందరు ఒక్కమారుగా ఏకీభవించి మీద విరుచుకుపడి, అతని నిస్సహాయత అనువుగా తీసుకుని గొంతు నులిమి హత్య చెయ్యాలని ముమ్మందుకు లంఘిస్తున్నారు.

బసంత్ తన యావచ్ఛక్తి వినియోగించి ఆ వ్యక్తిని తన సందిట్లో అదిమి పట్టుకోవాలని ప్రయత్నించాడు.

అతి కష్టంమీద నోరు తెరిచి గట్టిగా కేక పెట్టాలని విలవిలలాడిపోయాడు. కాని, అతనికి క్రమక్రమంగా ఒంట్లో శక్తి క్షీణించిపోతున్నట్లనిపించింది. ఏకాకిగా పోరాడడానికి తగినంత శక్తి అతనికి లేదు. ఒకవైపున భీకరమయిన సంఘం నిలిచింది. వేరొకవైపున నాగరికత మీదికి ఉరకడానికి సిద్ధంగా ఉంది. ఇంకొక పక్క యావత్ప్రపంచము పిడికిలి బిగించి హుంకరిస్తున్నది. కాని, పాపం బసంత్ ఒక్కడే, ఏకాకి! తాను ఒక్కడు ఏమి చెయ్యగలడు? అంత భీకరమయిన అన్యాయానికి ఎదురుగా నిలిచి ఒంటరి పోరాటం ఎలా కొనసాగిస్తాడు? అతడు ఎవ్వరిని ఎప్పుడు ఏ విధమయిన సహాయము అర్థించలేదు. ఉద్యోగం కోసమని ఎప్పుడు దరఖాస్తు పెట్టలేదు. ఎంతటి వ్యక్తి అయినా సరే, తల వంచలేదు! అన్యాయాలు, మోసాలు, అసత్యాలు, దౌర్జన్యాలు మొదలయినవాటి ఉనికి ఎప్పుడు అతడు గుర్తించలేదు. అయితే అవి అన్నీ ఇప్పుడు కట్టకట్టుకుని ఒక్కసారిగా మీదికి ఉరికి గొంతు నులిమి చంపివేస్తున్నాయి.

అతని శరీరం అంతా దట్టంగా చెమటపట్టి తడిసి ముద్ద అయింది.

తన తోటి మానవు లందరు కుమ్మక్కు చేసి చివరికి తన స్వాతంత్ర్యం కూడా అపహరించివేసి చేజిక్కించుకుపోతున్నారని ఆ సమయంలో బసంత్‌కు అనిపించింది. వా రందరు తాను సుఖంగా జీవించే హక్కు అపహరించారు. తన నెత్తిమీద అడుగడుగునా అవమానాల వర్షం కురిపించారు. ఇక ఇప్పుడు అగౌరవంతోపాటు అసహజమయిన మరణశిక్ష విధిస్తున్నారు. దానితోపాటు జీవితం పరిసమాప్తం చేసుకునే స్వాతంత్ర్యం కూడా తీసుకొని బాగా శించపరచాలని నిశ్చయించుకున్నారు....

"నువ్వు ఒక సర్వ స్వతంత్ర వ్యక్తిగా జీవించడానికి వీలులేదు. మాతో కలిసి మాలాగే బతుకు! మాలాగే అబద్ధాలాడు. యథేచ్ఛగా నల్లబజారు వ్యాపారం సాగించి, పచ్చి మోసాలతో తోటి మానవుల సొమ్ము కాజెయ్యి. అప్పుడు నిన్ను ఎంతో గౌరవించి విడిచి వేస్తాము. ఆ తరవాత నీకు ఏడు వందలు మొదలు కొని 15 వందల జీతంతోపాటు కారు, కలకత్తా మధ్య ఒక గొప్ప భవంతి ఇస్తాము. బిరుదులతో నిన్ను అలంకరిస్తాము. ఇంతేకాదు; నువ్వు ఏది కావాలనుకున్నా వెంటనే అది నీ ఒళ్ళో పడుతుంది! మా మాట కేమాత్రమయినా ఎదురు చెప్పావా? ఏసు క్రీస్తును చేసినట్టే నిన్ను సిలువమీది కెక్కించి చంపివేస్తాము. గాంధీజీ హృదయం తుపాకి గుళ్ళతో తూట్లు పొడిచినట్టే నీ గుండె చీల్చివేస్తాము! తెలిసిందా?"

అదే వారి ధోరణి!

* * * *

ఆ మరునాడు సాయంత్రానికి పోలీసులు, అతని తల్లి, నందిని అందరు వచ్చారు. బసంత్ మృత శరీరం చూసి నిలువునా నిర్ఘాంతపడ్డారు. సమీర్ కూడా వచ్చాడు. బాకుతో గుండెలు పొడుచుకుని బసంత్ ఆ విధంగా జీవితం ఎందుకు అంతం చేసుకున్నాడో ఎవ్వరికి బోధపడలేదు. పోలీసులు అతని మాట్‌కేసు అంతా గాలించారు. ఎక్కడ అతని రిస్టువాచి, ఫౌంటెన్ పెన్, ఉంగరాల జాడ కనపడలేదు. నెలకు ముప్ఫయి రూపాయలు ఇచ్చి అద్దెకు తీసుకున్న అతని గది ఆ మరునాడే వేరొకరు 150 రూపాయలు ఇచ్చి తీసుకున్నారు.

ప్రపంచం యథాప్రకారంగా తనదారిలో సాగిపోయింది. ★

# హరివిల్లు

## వి. ఎస్. బాబు

వెలుగు నొక మారు నాలోన వింత వెలుగు.

కలుగు నెదలోన నొక క్రొత్త గగురుపాటు.
చెలగు సద్భావ మాధురీ శ్రీమనోజ్ఞ
లలిత సౌందర్య సానంద లహరు లహహ!

ఏమి? నాలోన మధుర భావాలు రేగి
నవ్య చైతన్య భరితమౌ దివ్యగాన
మఖిల లోకాల రవళించు, నలలవోలె
పొంగులెత్తుచు గుండెలు పులకరింప!

విమలమై నట్టి నా హృది మధుర భావ
వీచికల వింతరంగుల వెలుగు లీను,
నుదయ పవనాల నూగుచు మృదుల హాస
మొలుకు తామర పూవుల కొలను వోలె.

విశ్వమే నేను! నాలోని వేదనార్ద్ర
హృదయమే విశ్వనాదుని హేల వీణ!
అందు పలికెడి రాగాలు హాయి గొలుపు,
నేద దీర్చును, నిదురింపజేయు జగతి.

నేను నవ్విన నొక లిప్త వేదన మరచి,
మరల నొక లిప్త వేదన మరగి పోదు;
తలప జీవిత మొక ఇంద్ర ధనువు వోలె
రంగు రంగుల దీపించు రంగభూమి.